


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 03-11-2023 సంపుటి : 06 సంచిక : 59 పేజీలు : 8 వెల : రూ 3-00

# వాననీటి సద్వినియోగంతోనే నీటి సమస్యకు చెక్

**అధిక వర్షపాతం ఉన్న ప్రాంతం నుంచి నీటి తరలింపు**
**ఇరిగేషన్ సమస్యలకు ఆమోదయోగ్య పరిష్కారం రావాలి**
**దిగువ రాష్ట్రంగా ఉన్నప్పటికీ ఎలికి నీటి సమస్యలు**
**వ్యవసాయ రంగానికి రాష్ట్రంలో తీవ్ర నిటి కొరత**
**ఐసిఐడి అంతర్జాతీయ సదస్సులో సిఎం జగన్ వెల్లడి**
**జలవనరు పరిరక్షణకు కేంద్రం ప్రత్యేక చర్యలు**
**కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వెల్లడి**





విశాఖపట్టణం,నవంబర్2 : సీజన్‌లో పడే ప్రతి వాన చుక్కనూ ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకున్నప్పుడే కరవును ఎదుర్కోగలమని ఏపీ సీఎం జగన్ అన్నారు. అధిక వర్షపాతమున్న ప్రాంతాల నుంచి కరవు కోరల్లో చిక్కిన భూములకు నీటిని మళ్లించే ప్రణాళిక అవసరమని చెప్పారు. విశాఖలో కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్(ఐసీఐడీ)పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 90 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. నీటి సమస్యలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాలు సూచించాలని కోరారు. రాష్ట్రం జలవనరులపరంగా మిగిలిన రాష్ట్రాల మాదిరిగానే సమస్యలు ఎదుర్కొంటోందని అన్నారు. వ్యవసాయానికి నీటికొరత ప్రధాన సమస్యగా ఉందని చెప్పారు. దీనికి మైక్రో ఇరిగేషన్ ఒక సమాధానంగా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వర్షాలు కురిసే సమయం బాగా తగ్గిపోయిందని.. ప్రతి నీటి బొట్టునూ కాపాడుకోవాలన్నారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, జల వనరుల నిపుణుడు ఎన్.డి.గులాటీ మాట్లాడుతూ.. ఉత్తమ వ్యవసాయ పద్ధతులు, జలవనరులను సమర్థంగా వినియోగించుకోవడం అవసరమన్నారు. భారత్‌లో ప్రస్తుతం 250 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉందని చెప్పారు. నీటి పునర్వినియోగానికి మంచి పరిష్కారాలను ఈ సదస్సు సూచించాలని కేంద్ర మంత్రి కోరారు. రాష్ట్రంలో సాగునీటిరంగం, వ్యవసాయం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం జగన్ తెలిపారు. సుమారు 90 దేశాల నుంచి 500 మంది ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ నెల 8 వరకూ ప్లీనరీ జరగనుంది. తొలుత ముఖ్య అతిథులను సత్కరించిన అనంతరం వారికి నిర్వాహకులు జ్ఞాపికలు బహూకరించారు.

# ముఖ్యమంత్రి జగన్ కు విశాఖ అక్రిడేటెడ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ వినతి

**సొసైటీ సభ్యుల జాబితా అందజేత**



భీమవరం అక్టోబర్ 2(ఆంధ్ర రేఖ ) స్టాఫ్ రిపోర్టర్ విశాఖలోని జర్నలి స్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించా లని కోరుతూ విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ముఖ్యమంత్రి జగన్ కు వినతి పత్రం అందజేశారు. విశాఖ వచ్చిన ముఖ్యమంత్రి జగన్ ను గురువారం ఉదయం ఐటీ హిల్స్ హెలిప్యాడ్ వద్ద సొసైటీ గౌరవ అధ్యక్షులు కే.జి.రాఘవేం దర్ రెడ్డి, అధ్యక్షులు బి . రవికాంత్ లు కలిసి తమ సొసైటీ ద్వారా రిజిస్టర్ అయిన అక్రిడేటెడ్ జర్నలి స్టుల వివరాలను ఆయనకు అంద జేశారు. ఈ ఏడాది అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టుల వివరాలు, 2006 నుంచి 2022 వరకు వివిధ సంవత్సరాల్లో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల వివరాల జాబితాను ఆయనకు అందజేశారు. సుమారు 18 ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు న్యాయం చేయాలనికోరారు. దీనిపైముఖ్యమంత్రిజగన్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకుఇళ్ల స్థలాలుకేటాయించేవిషయాన్నిపరిశీలించాలని ముఖ్య మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ధనుంజయ రెడ్డి కి సూచించారు. విశాఖలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులకు న్యాయంజరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రినికలిసినవారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్‌సొసైటీ ఉపాధ్యక్షుడు కె.మురళీ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐజీ ఆస్పత్రిలో అడ్మిట్ అయిన చంద్రబాబు



హైదరాబాద్: ,నవంబర్2 : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఏఐజీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు జరుగుతున్నాయి. స్కిల్? కేసులో అనారోగ్య కారణాలరీత్యా మధ్యంతర బెయిల్? పొందిన చంద్రబాబు.. స్కిల్? కేసులో 52 రోజుల పాటు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబు అనారోగ్య కారణాలరీత్యా.. మధ్యంతర బెయిల్ పొందిన విషయం తెలిసిందే. బుధవారం గన్నవరం నుంచి హైదరాబాద్?కు చేరుకున్నారు. జూబ్లీహిల్స్?లోని తన నివాసంలో చంద్రబాబును ఏఐజీ వైద్యుల బృందం కలిసింది. చంద్రబాబు తాజా ఆరోగ్య పరిస్థితి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం చంద్రబాబు చెప్పిన వివరాలను పరిశీలించిన తరువాత ఇవాళ.. ఆస్పత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవల్సిందిగా డాక్టర్ల బృందం సలహా ఇచ్చింది. ఈ మేరకు చంద్రబాబు ఇవాళ ఆసుపత్రికి వెళ్లారు. ఏఐజీ వైద్య పరీక్షల అనంతరం బాబు ఆస్పత్రిలో అడ్మిట్? అయ్యారు. చంద్రబాబు ఒక రోజు ఏఐజీ ఆస్పత్రిలో ఉండే అవకాశం ఉంది.

# అన్ని పోలింగ్ స్టేషన్ లను పరిశీలించండి

**నవంబర్ 4, 5 తేదీల్లో, డిసెంబర్ 2,3 తేదీల్లో నిర్వహించనున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం గురించి ప్రజలకు తెలిసేలా చర్యలు చేపట్టండి**
**టెలికాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన**



కర్నూలు, నవంబర్ 02:- కేంద్ర ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అన్నీ సక్రమంగా ఉండేలా ప్రతి పోలింగ్ స్టేషన్ను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఈఆర్‌ఓలను అదేశించారు. గురువారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపీడీఓ లు, తదితరులతో ఎన్నికలు, రీ సర్వే, హౌసింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ ను వ్యక్తిగతంగా పరిశీలించి సెక్యూరిటీ, ఇతర లాజిస్టిక్స్ తదితర అంశాలను పరిశీలించి అన్నీ కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్‌ఓలను ఆదేశించారు. డిసెంబర్ నెలలో కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారుల చే ఎన్నికల సంసిద్ధత పై సమీక్ష నిర్వహించనున్న సందర్భంగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు ..ఓటర్ల ముసాయిదా జాబితా కి సంబంధించి అనామలిస్, జంక్ క్యారెక్టర్స్ కి సంబంధించి ఏమైనా అర్జీలు వచ్చిన వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఈఆర్‌ఓ, ఎఈఆర్‌ఓ లను కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 4, 5 తేదీలలో మరియు డిసెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. వీటి గురించి ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఆర్‌ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా నమోదుకాని ఓటర్లు ముఖ్యంగా కళాశాలల్లో విద్యార్థులు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటర్ గా నమోదు చెందేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రతి ఒక పోలింగ్ స్టేషన్ ను పరిశీలిస్తున్నారా, ఇంతవరకు సమస్యాత్మకంగా ఉండే పోలింగ్ స్టేషన్లను ఏవైనా గుర్తించారా? అదే విధంగా ఓటర్ల ముసాయిదా జాబితా కి సంబంధించి ఇంతవరకు ఏవైనా క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ వచ్చినట్లయితే వాటిని పరిష్కరించారా లేదా అని సంబంధిత ఈఆర్‌ఓ లను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కేవలం పొలిటికల్ పార్టీ సమావేశాల్లో లేవనెత్తిన పోలింగ్ స్టేషన్ లే కాకుండా అన్ని పోలింగ్ స్టేషన్ లను పరిశీలించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.. అదే విధంగా ఓటర్ల ముసాయిదా జాబితా కి సంబంధించి ఇంతవరకు క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ రాకున్నా మరలా ఒకసారి సంబంధిత బిఎల్‌ఓ లతో ఇంటింటి సర్వే చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఈఆర్‌ఓ లను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి బిలో బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి బేస్మెంట్ లెవెల్ స్థాయికి వెల్దుర్తి, కర్నూలు, నందవరం మండలాలు జీరో పురోగతి నమోదు చేశారని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. బేస్మెంట్ లెవెల్ స్థాయి నుండి కంప్లిషన్ లెవెల్ స్థాయికి గోనెగండ్ల, చిప్పగిరి, కృష్ణగిరి, కోడుమూరు, గూడూరు, ఆదోని అర్బన్లలో జీరో పురోగతి ఉందని, ఇలాగే జీరో పురోగతి నమోదు చేస్తే సంబంధిత హౌసింగ్ ఎఈ ల మీద చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. గ్రౌండ్ ట్రూతింగ్ త్వరితగతిన పూర్తి చేసి నవంబర్ 20వ తేదీ నాటికి విలేజ్ సెక్రటరీ, వీఆర్వో లాగిన్ లలో డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సంబంధిత డివిజనల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్సో కర్నూల్ నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, మల్లికార్జునుడు, కర్నూల్ ఆర్డీఓ హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, ఈఆర్వోలు,ఇంచార్జ్ హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న చెరువు గట్టుపై అభివృద్ధి పనుల పరిశీలన



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 02 :-చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ లో వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పరిశీలించారు. గురువారం స్థానిక చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చేలా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి గ్రీన్ కో అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నంద్యాల పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చే రీతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేసి వారం రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న అరకొర పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రీన్ కో ప్రతినిధులను సూచించారు. రెస్టారెంట్ బిల్డింగ్ పునర్నిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలు, అవుట్డోర్ జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్, ఫుడ్ కౌంటర్ తదితర పనులను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఖాళీ ప్రదేశాల్లో ఆకర్షించే రీతిలో గ్రీనరీ చేపట్టాలని సూచించారు చెరువులో బోటింగ్ చేసేందుకు వీలుగా అందుబాటులో ఉంచిన మోటార్ బోట్లు, ఫెడల్ బోట్లను కలెక్టర్ పరిశీలించారు.

# అసెంబ్లీ ఎన్నికలకు పరిశీలకులుగా ఇతర రాష్ట్రాల ఐఏఎస్, ఐపీఎస్‌లు.. నియమించిన ఈసీ




హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల ఐఏఎస్, ఐపీఎస్ అధికారలను ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. సాధారణ పరిశీలకులుగా 67 మంది ఐఏఎస్ అధికారులు, 39 మంది ఐపీఎస్ అధికారులను పోలీస్ పరిశీలకులుగా నియమించింది. వీరంతా ఈ నెల 10 నుంచి రంగంలోకి దిగనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదల కానుంది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 5న ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు స్వీకరించరు. ఈ నెల 10న నామినేషన్ల గడువు ముగియనుంది. 13వ తేదీన అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తారు. 15వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అదే రోజు తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడుతాయి.

# సంపాదకీయం

శుక్రవారం 03-11-2023

## లీడర్ కేంద్రంగా ఓట్లు

దేశంలో ఒకప్పుడు పార్టీని చూసి జనం ఓటు వేసేవారు. ఆ తర్వాత స్థానిక అభ్యర్థిని చూసి ఓట్లు పడేవి. గతం దశాబ్దకాలంగా దేశవ్యాప్తంగా 'లీడర్' కేంద్రంగా ఓట్లు పడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ విషయంలో ఇప్పటికీ ముందంజలో ఉన్నారని చెప్పొచ్చు. గత రెండు పర్యాయాలు జరిగిన సార్వత్రిక ఎన్నికల సరళిని గమనిస్తే.. మోదీని గెలిపించడం కోసం స్థానిక అభ్యర్థి ఎవరైన్నది చూడకుండా జనం ఓట్లేస్తూ వచ్చారు. ఇదే ట్రెండ్ కొన్ని రాష్ట్రాల్లోనూ కొనసాగింది. ఈ పరిస్థితుల్లో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో వ్యూహంతో ముందుకెళ్లాలని కాంగ్రెస్ పెద్దలు నిర్ణయించినట్టు తెలిసింది. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ముందే ప్రకటించడం ద్వారా ప్రయోజనం ఉంటుందని భావిస్తుండగా.. రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల విషయంలో తేల్చకపోవడమే మంచిదని భావిస్తోంది. సాధారణంగా పార్టీ మరోసారి గెలిస్తే సిట్టింగ్ సీఎం కొనసాగుతారు. కానీ కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో గెలిచిన తర్వాత ముఖ్యమంత్రులను మార్చిన సందర్భాలు సైతం లేకపోలేదు.తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే.. తెలంగాణలో సీఎం కే. చంద్రశేఖర రావు (కేసీఆర్) ఉద్యమనేతగా తెచ్చుకున్న గుర్తింపుతో 2014లో గెలుపొందగా.. 2018లో ఆయన పనితీరుతో మెప్పు పొంది మరిన్ని ఎక్కువ స్థానాల్లో గెలుపొందారు. స్థానిక అభ్యర్థి ఎవరన్నది చూడకుండా ఈ రెండు ఎన్నికల్లో జనం కేసీఆర్ కోసమే ఓట్లు వేసినట్టు స్పష్టమవుతోంది.మరోసారి ఆయనే సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగగా.. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ప్రకటించకపోయినా బీసీ నేతను సీఎంను చేస్తామంటూ ప్రకటించింది. ఇక కాంగ్రెస్ సీఎం ఫేస్ ఎవరన్నదే ఇప్పుడు చర్చనీయాంశం. మరి ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తుందా.. లేక ఎన్నికల్లో గెలిచిన తర్వాత చూసుకోవచ్చులే అనుకుంటుందా? ఇదే ఇప్పుడు సర్వత్రా ఆసక్తి కల్గిస్తున్న అంశం.కొన్ని సర్వేల అంచనాలతో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్సాహంతో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తోంది. చత్తీస్‌గఢ్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి భూపేష్ భగేల్ నేతృత్వంలో ఎన్నికల ప్రచారంలో ముందుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల్లో గెలిస్తే మరోసారి ఆయనకే సీఎం సీటు కట్టబెట్టాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. ఇదే తరహాలో మధ్యప్రదేశ్‌లో గెలిస్తే మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌కే ముఖ్యమంత్రి పీఠం అంటూ ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.కానీ ఎటొచ్చీ రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది పార్టీ అధిష్టానం నుంచి ఎలాంటి సంకేతాలు కనిపించడం లేదు. రాజస్థాన్‌లో ప్రస్తుత ఎన్నికల వ్యవహారం మొత్తం ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ చేతుల మీదుగానే సాగుతున్నప్పటికీ.. అక్కడ పార్టీ గెలిచిన తర్వాత ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పలేకపోతోంది. సచిన్ పైలట్ రూపంలో పొంచి ఉన్న తిరుగుబాటు ముప్పే ఇందుకు కారణమా అన్న చర్చ జరుగుతోంది. 80వ దశకంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా అర్జున్ సింగ్ ఉన్న సమయంలో ఇదే జరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఢిల్లీలో రాజీవ్ గాంధీని కలవడానికి వచ్చినప్పుడు, రాజీవ్ ఆయన్ను గవర్నర్‌గా పంపి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోతీలాల్ వోరాను నియమించారు. తాజాగా 2005లో సుశీల్ కుమార్ షిండే నేతృత్వంలో మహారాష్ట్రలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. కానీ అధిష్టానం అధికార పగ్గాలను విలాస్‌రావ్ దేశ్‌ముఖ్‌కు అప్పగించింది. ఈ తరహాలో రాజస్థాన్‌లో కూడా జరగవచ్చని, అశోక్ గెహ్లాట్ నేతృత్వంలో పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చినా సరే.. ఆయన్ను సీఎంగా కొనసాగించే అవకాశం ఉండకపోవచ్చని ఏఐసీసీలో జోరుగా చర్చ జరుగుతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో సచిన్ పైలట్ సారథ్యంలో పార్టీ గెలుపొందినప్పటికీ.. ఆయనకు సీఎం పదవి దక్కలేదు. సీఎం సీటుపై కన్నేసిన ఆయన మధ్యలో ఓసారి ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేసినప్పటికీ, గెహ్లాట్ చాతుర్యంతో ఆ ముప్పు నుంచి తప్పించుకోగలిగారు. సచిన్ పైలట్‌ను శాంతింపజేసేందుకు అధిష్టానం పెద్దలు ఇచ్చిన హామీలేంటి అన్నవి బయటి ప్రపంచానికి తెలియకపోయినా.. ఏఐసీసీ అధ్యక్ష బాధ్యతల్ని గెహ్లాట్‌కు అప్పగించే ఉద్దేశంతో ఆయన్ను సీఎం పదవి నుంచి కదిలించే ప్రయత్నం అధిష్టానం చేసింది.భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రకారం గెలుపొందిన పార్టీ ఎమ్మెల్యేలు అందరూ కలిసి ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. కొన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్నది ముందే ప్రకటించినప్పుడు ప్రజామోదం కూడా అందుకు తగ్గట్టే వచ్చినప్పుడు అనివార్యంగా ఆ నేత ముఖ్యమంత్రి అవుతారు. కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు సమావేశమై ముఖ్యమంత్రి ఎవరన్నది నిర్ణయించే అధికారాన్ని అధిష్టానానికి అప్పగిస్తున్నట్టు తీర్మానిస్తూ ఉంటారు. తద్వారా ఢిల్లీ నుంచి వెళ్లే సీల్డ్ కవర్ ద్వారా సీఎం ఎవరన్నది నిర్ణయించిన సందర్భాలు కూడా కోకొల్లలు .సీఎంపదవిఎవరిని వరించినా.. వ్యతిరేకించే వర్గంకాంగ్రెస్‌లో సిద్ధంగా ఉంటుంది. ఎప్పటికప్పుడు అధిష్టానం పెద్దలను కలుస్తూ సీఎంపై ఫిర్యాదులు చేస్తూ ఆ సీటు నుంచి దింపే ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటుంది.ముందు గెలుపొం దితే చాలు.. సీఎం ఎవరన్నది తర్వాత చూసుకోవచ్చు అన్న ధోరణిని అవలంబిస్తోంది. 'లీడర్' కేంద్రంగా జనం ఓట్లేస్తున్న ఈ తరుణంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వ్యూహం ఫలిస్తుందా.. బెడిసికొడుతుందా అన్నది

## అవినీతి లేని బ్యాంకు గా రూపొందించండి

### కెడిసీసి బ్యాంకు ఛైర్మన్ శ్రీమతి ఎస్ వి. విజయ మనోహరి



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 02:- ఉమ్మడి కర్నూలు జిల్లా కెడిసీసి బ్యాంకు ఛైర్ పర్సన్ మాట్లాడుతూ విజిలెన్స్ అవేర్నెస్ వీక్ సందర్భముగా బ్యాంకు సిబ్బంది చేత ప్రతిజ్ఞ కార్యక్రమము నిర్వహించామని తెలిపారు . బ్యాంకు సిబ్బంది అవినీతి లేని బ్యాంకుగా రూపొందించాలని రైతులకు మరియు ఖాతాదారులకు మెరుగైన సేవలు కల్పించాలని ఛైర్ పర్సన్ సూచించారు .ఛైర్ పర్సన్ శ్రీమతి ఎస్.వి. విజయ మనోహరి ప్రధానకార్యాలయములోని బ్యాంకింగ్ విభాగములో "ఈ" స్టాంపింగ్ సేవలను గురువారం ప్రారంభించినారు. ప్రస్తుతము ఈ సేవలు క్రిష్ణానగర్, ప్రధానకార్యాలయము బ్యాంకింగ్ మరియు ఆదోని శాఖలలో మొదలైనట్లు ఆమె తెలిపారు. ఈ నెలాఖరులో మిగిలిన శాఖలలో కూడా "ఈ" స్టాపింగ్ సేవలు రైతులకు అందుబాటులో కల్పించబడుతాయని అన్నారు. మరియు బ్యాంకు కల్పిస్తున్న సేవలను అందరు సద్వినియోగ పరచుకోవలసినదిగా సూచించారు .ఈ కార్యక్రమములో బ్యాంకు ముఖ్యకార్యనిర్వహణాధికారి పి. రామాంజనేయులు బ్యాంకు పర్సన్ ఇంఛార్జి కమిటీ సభ్యులు కె. వెంకట రమణా రెడ్డి , ఆప్కాబ్ జి.యం / ఓ.ఎస్.డి. యం. విజయ కుమార్ ,, ఆప్కాబ్ . డి.పి.డి.యం శ్రీమతి నహిదా సుల్తానా బ్యాంకు డి.జి.యం.లు బి.వి. నాగి రెడ్డి , బి. సునీల్ కుమార్ ఇతర సీనియర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### వడ్డెర సంఘం నాయకులు డిమాండ్



విభారె న్యూస్‌నంద్యాలమా ప్రతినిధినవంబర్ 02 :- వడ్డెరలను ఎస్టీ జాబితా చేర్చాలని గురువారం నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి కి వడ్డెర సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి శిల్ప సుబ్బరాయుడు. వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్. సంపంగి శివ. భాస్కర్. బండి ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షుడు శివ.భాస్కర్‌నంద్యాలజిల్లావడ్డెర సంఘం అధ్యక్షుడు. అశోక్ బాబు. సుబ్బమ్మ. రామసుబ్బమ్మ. ప్రమీలమ్మ. పాల్గొన్నారు. జాతీయ కార్యదర్శి శిల్ప సుబ్బ రాయుడువడ్డెరసంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ మాట్లాడు తూ వడ్డెర కులస్తులు కులవృత్తి వంశపరంగా బేల్దారి పనిని వృత్తిగా చేస్తూ జీవనం సాగిస్తున్నారు. జగనన్న పథకం కింద వడ్డెర కుటుంబాలకు పదివేల ఆర్థిక సాయం ప్రకటించి ఆదుకోవాలన్నారు. వడ్డెరలకు కాంట్రాక్టు పనులలో 30 రిజర్వేషన్‌కలిగించి రెండు కోట్ల వరకు రిజర్వేషన్లునిర్మాణపనులు కలిగించాలనిడిమాండ్ చేశారు. కాంట్రాక్టు పనులలో ఈఎండి లేకుండా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు ప్రస్తుతము అసెంబ్లీ సమావేశాలలో క్యాబినెట్ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఆమోదింప చేయడం ద్వారా 50 లక్షల వడ్డెర కుటుంబాలు లబ్ధి పొందుతాయని అన్నారు .

## ఫిష్ మార్కెట్ పరిశీలిస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం నవంబర్ 02 :,ఫిష్ మార్కెట్ ను ఫిషర్ మెన్ కళ్యాణ మండపంగా తీర్చిదిద్దుతాం.అని ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు అన్నారు.అధునాతన ఫిష్ మార్కెట్ ను ఫిషర్ మెన్ కళ్యాణ మండపంగా తీర్చి దిద్దుతా మని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నర్సాపురం పట్టణం 12,వ వార్డులో మత్యకారుల వ్యాపారాభివృద్ధికి ఉపయోగపడేలా 15ఏళ్ల క్రితం రూ 90 లక్షలతో నిర్మించిన అధునాతన ఫిష్ మార్కెట్ ను పరిశీలించిన రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, మత్స్య కార సంఘం పెద్దల తో కలసి గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పరిశీలించారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఫిష్ మార్కెట్ నిరూపయోగంగా ఉండటంతో ఫిషర్ మెన్ కమ్యూనిటీ కి కల్యాణ మండపం నకు కేటాయించాలని మత్స్య కార సంఘం పెద్దలు కోరడంపై రాజ్యసభ సభ్యులు వెంకటరమణ కు ప్రసాదరాజు వివరించారు. నిరూపయోగంగా ఉన్న భవనం ను కల్యాణ మండపం గా తీర్చి దిద్దడం అభినంద నీయం అని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ కొనియాడారు. ఈ సందర్బంగా రాజ్యసభ సభ్యులు వెంకటరమణ కు ఫిష్ మార్కెట్ భవనం ప్రాంతం ను ఫిషర్ మెన్ కల్యాణ మండపంగా తీర్చిదిద్దడానికి అయ్యే ఖర్చులో తన వొంతు గా రూ: 50 లక్షలు రూపాయలు నిధులు మంజూరు చేస్తానని ప్రసాదరాజు కు తెలిపారు. ఇది శుభ పరిణామమని, ఫిషర్ మెన్ కమ్యూనిటీ కి ప్రసాదరాజు పెద్ద పీట వేయడమే గాకుండా అన్ని విధాలుగా అండగా ఉండటం విశేషం అన్నారు. ప్రసాదరాజు కోరిక తో పాటు ఫిషర్ మెన్ సామాజిక వర్గానికి నా వంతు సహాయ సహకారం అందించాలనే లక్ష్యం తో కళ్యాణ మండపంగా తీర్చిదిద్దడానికి నేను భాగస్వామి కావడం ఆనందం గా ఉందన్నారు. అలాగే ఫిషర్ మెన్ పెద్దల విరాళం, మరికొన్ని నిధులు రూ: కోటి రూపాయలు తో ఫిషర్ మెన్ కళ్యాణ మండపాన్ని అందుబాటులోకి తీసుకొస్తానని ప్రసాదరాజు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం లో బలమైన సామాజిక వర్గం మత్యకారుల కళ్యాణ మండపంను అత్యాధునిక వసతులతో ఎక్కడ లేనివిధంగా నిర్మించాలన్నదే తన ధ్యేయం అని ప్రసాదరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్ పర్సన్ బర్రె వెంకట్ రమణ, జిల్లా మత్యకార సంఘం అధ్యక్షులు అండ్రాజు చల్లారావు, జడ్పిటిసి సభ్యులు తిరుమని బాబ్జి,మత్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బి. పూర్ణచంద్రరావు, బర్రె శంకర్, , బర్రె జయరాజు,మల్లాడి బుజ్జి,కర్రీ ఏసు బాబు,గాడి నెహ్రూ, పిన్నమరాజు పృధ్వి రాజు, పొన్నమండ నాగేశ్వరరావు, మత్యకార సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కు విశేష స్పందన

### డాక్టర్ అంకి రెడ్డి హెల్త్ ఆఫీసర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 02:- . జగనన్న ఆరోగ్యసురక్ష కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి అన్నారు . ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు . ఓపీలు తీసుకున్న వారికి అన్ని రకాల ప్రాథమిక పరీక్షలతో పాటు ఉచితంగా వారికి కావాల్సిన మందులు పంపిణీ చేస్తామన్నారు.వైయస్ ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ . ఆత్మకూర్ బస్టాండ్ వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లను గురువారం ఆయన పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు . జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు .ఈకార్యక్రమంలో.మెప్మా పీడీ భాస్కర్ రెడ్డి . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ.శివప్రసాద్ రెడ్డి . పలువురు డాక్టర్లు. సచివాలయ హెల్త్ సెక్రటరీలు . ఆశా వర్కర్ల. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీటి కోసం కల్లుకుంట రైతులు ఆందోళన



పెద్దకడబూరు నవంబరు 02 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండలంలోని కల్లుకుంట గ్రామ శివారుల్లోని 2ఆర్, 3ఆర్ కాలువల పరిధిలోని రైతులు సాగునీటి కోసం కాలువల వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. 2ఆర్, ఆర్ కాలువలకు సాగునీరు విడుదల చేసి 24. గంటలు గడవక ముందే బాపురం, చిన్నతుంళం రైతులు సాగునీరు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా కల్లకుంట రైతులు అడ్డుకున్నారు. 2ఆర్, 3ఆర్ కాలువ పరిధిలోని ఆయకట్టు భూములను తడిపిన తర్వాత తీసుకెళ్లమని చెప్పారు.

## వివాహానికి హాజరైనగౌతమ్ రెడ్డి.



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- అక్టోబర్ 2 డోన్ పట్టణంలో వెంకటాచలం ఫంక్షన్ హాల్ నందు ఉంగరాన్నిగుండ్ల గ్రామ టిడిపి నాయకులు మెట్ట మద్దయ్య కుమారుని వివాహమునకు హాజరైన డోన్ నియోజకవర్గ టిడిపి యువనాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి మరియు టిడిపి నాయకులు

## "మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం



పెద్దకడుబూరు నవంబర్ 02 ( విభారె న్యూస్ ) పెద్దకడుబూరు మండలంలో ఎపి మోడల్ స్కూల్ చుట్టు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని ఏపీజీబీ మేనేజర్ రంగప్ప పిలుపునిచ్చారు. గురువారం పెద్దకడబూరులో ఏపీ మోడల్ స్కూల్ లో పరిశుభ్రతను వ్యవస్థీకకృతం చేయడం, శుభ్రత సేవా కార్యక్రమాలలో రంగప్ప ఏపీజీబీ మేనేజర్ ఆధ్వర్యంలో గురువారం మొక్కులు నాటే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటి సంరక్షించాలని హితవు పలికారు. ఇందులో ప్రిన్సిపాల్ రంగన్న, ఏపీఓ రామన్న పాల్గొన్నారు.

## పోలీసులు అదుపులో దారి దోపిడి ముఠా

పల్నాడు,పల్నాడు జిల్లాలో దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠా వ్యవహారం గుట్టురట్టుఅయింది. దొంగల ముఠాకి నాయకుడిగా ఒక పోలీస్ అధికారి కొడుకు వ్యవహరించినట్లు నిర్ధారిం చారు. 60 లక్షల విలువైన2000 నోట్లు ఇస్తే ,, 50 లక్షల రూపాయల 500 నోట్లు ఇచ్చేలా డీల్ కుదిరింది. పది లక్షల కమిషన్ కోసం డీల్ కి పోలీస్ అధికారి కొడుకు ఒప్పుకు న్నాడు. నగదు తీసుకుని కోటప్పకొండ వెనుకవూర్చుకుని సొమ్ముతో దొంగలు పరారయ్యాడు. ఊహించని ఘటనతో పోలీసులను బాధిత వ్యాపారి ఆశ్రయించాడు. నిందితుడు తండ్రి పోలీస్ అధికారి ప్రస్తుతం నరసరావుపేటలో పనిచేస్తున్నాడు. కేసునమోదు చేయడంలో పోలీసులు తాత్సారం పలు విమర్శలకు దారి తీసింది. తన కొడుకు పేరు లేకుండా చూడాలని పోలీస్ అధికారి వైసీపీ ఎమ్మెల్యే వద్ద వేడుకున్నట్లు సమాచారం. మొత్తం వ్యవహారం పల్నాడు జిల్లా పోలీసు వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తు తం నరసరావుపేట పోలీసుల అదుపులో నిందితులు వున్నారు.

.ఎమ్మెల్యే ఇంటిపై దాడి?ఫర్నిచర్ ధ్వంసంగూడూరు ,గూడూరు లో గూడూ రు ఎమ్మెల్యే వరప్రసాదరావు ఇంటిపై గుర్తుతెలియని దుండ గులు దాడి చేసి బయట ఉన్న ఫర్నిచర్ ధ్వంసం చేసారు. గూడూ రు ఎమ్మెల్యే వెలగ పల్లి వరప్రసాద్ రావు గూడూరు సొసైటీ ప్రాంతం లో ఇల్లు అద్దెకి తీసుకొని ఉంటున్నారు ఈ క్రమంలో ఎమ్మెల్యే ఇంట్లో లేని సమయంలో నిన్న అర్ధరాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని దుండగులు ఎమ్మెల్యే ఇంటిలోకి ప్రవేశించి బయట ఉన్న కుర్చీలు టేబుల్ ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు, ఇప్పటికే అనేక విషయాల్లో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసింది పథకం ప్రకారమెనా, లేక ఇది ఆకతాయిల పనా అనేది తెలియాల్సి ఉంది ఈ ఘటనకు పాల్పడింది ఎవరు అనే విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు

## అంబోతు హల్ చల్ ..ఐదుగురికి గాయాలు

సామర్లకోట,సామర్లకోట పట్టణం లో ఆంబోతు దాడిలో అయిదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో ఒక పారిశుధ్య కార్మికురాలు, ఒక న్యాయవాది, మరో నలుగురు స్థానికులు ఉన్నారు. గాయపడిన న్యాయవాదిని చికిత్స నిమిత్తం కాకినాడ జీ జీ హెచ్ కు తరలిం చారు. .మిగిలిన వారికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేసారు. పశువైద్య సిబ్బంది రంగంలోకి దిగి ఆంబోతుకు మత్తు ఇంజెక్షన్ ఇచ్చి అదుపులోకి తీసుకున్నారు.

## మేడిగడ్డలో రాహుల్ గాంధీ

జయశంకర్ భూపాలపల్లి ,కాంగ్రెస్అగ్ర నేత రాహుల్ గాంధీ గేనేవానం జిల్లాలోని మేడిగడ్డలో పర్యటించారు. హెలికాప్టర్ లో అక్కడికి చేరుకున్న రాహుల్ గాంధీ కి పార్టీ రాష్ట్ర ఇన్ చార్జ్, మాణిక్ రావు ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు తదితరులు స్వాగతం పలికారు. అక్కడ జరిగిన మహిళా సదస్సు లో రాహుల్ పాల్గొన్నారు. తరువాత మేడిగడ్డ బ్యారే?జ్ నే అయన పరిశీలించారు. దాదాపు గంటనర్ర పర్యటన తరువాత అయన హైదరాబాద్ కు బయలుదేరారు

# ఇమేజ్ తెచ్చిందా... డ్యామేజ్ అయిందా

విజయవాడ, నవంబర్ 2, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 53 రోజులకు జైలు నుంచి బయటకు వచ్చారు. 53 రోజుల కిందట రాజకీయ పర్యటనలో ఉన్న ఆయనను కర్నూలులో అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో చెప్పలేదు. ఎఫ్ఐఆర్‌లో కూడా పేరు లేదు. చివరికి అరెస్టు చేసిన తర్వాత స్కిల్ డెలవప్‌మెంట్ ప్రాజెక్టు అని చెప్పి కోర్టులో ప్రవేశ పెట్టారు. అప్పట్నుంచి ఏసీబీ కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకూ క్వాష్, బెయిల్ పిటిషన్లపై విచారణలు జరుగుతున్నాయి. మధ్యంతర బెయిల్ పిటిషన్ పై తీర్పు రావడంతో బయటకు వచ్చారు. ఇప్పుడు సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్‌పై తీర్పు రావాల్సి ఉంది. ఇదంతా న్యాయపరమైన పక్రియ. ఈ వ్యవహారంలో చంద్రబాబు రాజకీయంగా కార్నర్ అయ్యారా లేకపోతే మరింత బలపడ్డారా అన్నది రాజకీయవర్గాలకు అంతు చిక్కని విషయం.చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ఓ రేంజ్ లో ట్రెండింగ్ చేశారు. భారీ ర్యాలీకి ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే సీఐడీ వెంటనే కోర్టుకు వెళ్లి ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఆదేశాలు తీసుకు వచ్చింది. కేసు గురంచి మీడియాతో మాట్లాడకుండా ఆదేశాలు తెచ్చుకున్నారు. అయితే ఉండవల్లి నివాసానికి వెళ్లే ప్రతీ చోటా.. ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడి స్వాగతం పలికారు. దీంతో చంద్రబాబు కాన్వాయ్ చాలా నెమ్మదిగా సాగింది. ప్రజా స్పందన చూసి టీడీపీ నేతలు సంతోషపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ వల్ల టీడీపీకి మేలే జరిగిందని టీడీపీ వర్గాలు ఓ అంచనాకు వస్తున్నాయి. మరో నాలుగు నెలల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తున్న సమయంలో టీడీపీకి మరింత మేలు చేసేలా పరిస్థితులు ఉన్నాయని భావిస్తున్నారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుండి ప్రపంచంలో తెలుగు వారు ఉన్న ప్రతి దేశంలోనూ ఆయనకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు, చెన్నైల్లోనూ ప్రదర్శనలు జరిగాయి. యాభై రెండు రోజుల పాటు వీటిని కొనసాగిస్తూనే ఉన్నారు. చివరికి తెలుగుదేశం పార్టీ తెలంగాణలో పోటీ చేయడం లేదని ప్రకటించిన తర్వాత కూడా గచ్చిబౌలి స్టేడియంలో సీబీఎన్ గ్రాటిట్యూడ్ కాన్సర్ట్ నిర్వహించారు. స్టేడియం హౌస్ ఫుల్ అయిపోయింది. ఇలా ఏ కార్యక్రమం నిర్వహించినా చంద్రబాబుకు మద్దతుగా.. సంఘీభావం భారీగా ఉండేలా చూసుకున్నారు. రోజులు గడుస్తున్నా.. ఆ ప్రదర్శనలు కొనసాగాయి. నిజానికి చంద్రబాబు బయట ఉంటే.. సైబరాబాద్ ను నిర్మించానని పదే పదే చెప్పుకునేవారు. కానీ ఆయన జైల్లో ఉండటం వల్ల .. ఇలాంటి ప్రచారం ఐటీ ఉద్యోగులు చేశారు. చంద్రబాబు చేసిన మంచి పనులన్నీ ప్రజలకు తెలిసేలా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. చివరికి గచ్చిబౌలిలో జరిగిన సీబీఎన్ గ్రాటిట్యూడ్ సభ కూడా.. చంద్రబాబు హయాంలో నిర్మించిన స్టేడియంలోనే జరిగింది. ఇలా ప్రతి అంశం .. చంద్రబాబు దూర దృష్టి వల్లనే తెలుగు రాష్ట్రాల్లో సంపద సృష్టి జరిగిందని.. కొత్త తరానికి కూడా తెలిసేలా చేయగలిగారన్న అభిప్రాయం వినిపిస్తోంది. చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లు సీఎంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణలో ఆయన అధికారంలో లేక ఇరవై ఏళ్లు అయినా చంద్రబాబు ముద్ర కనిపించేలా చేసుకోగలిగారు. ఇదే విషయాన్ని బలంగా యువ ఓటర్ల దృష్టిలోకి తీసుకెళ్లగలిగారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మరో వైపు 73 ఏళ్ల చంద్రబాబును ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయనను జైల్లోనే ఉంచి.. ఎన్నికలకు వెళ్లాలనుకున్నారని టీడీపీ విస్తృత ప్రచారం చేసింది. చంద్రబాబు సతీమణి నిజం గెలవాలి పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు. నారా లోకేష్ చంద్రబాబు అరెస్టుతో ఆగిన భవిష్యత్‌కు గ్యారంటీని ప్రారంభించాలనుకున్నారు. ఈ మధ్య కాలంలో వైసీపీ మంత్రులు చేసిన వివాదాస్పద ప్రకటనలు, చంద్రబాబు మరణం, భువనేశ్వరి అరెస్టు అంటూ చేసిన ప్రకటనలను ప్రజల్లోకి తీసుకెళ్లి సానుభూతిని పెంచుకునేందుకు ప్రయత్నించారు. చంద్రబాబును అరెస్టు చేయకపోతే.. ఇప్పుడున్న పరిస్థితులు ఖచ్చితంగా ఉండేవి కావు. లోకేష్ పాదయాత్ర చేసేవారు. చంద్రబాబు భవిష్యత్ గ్యారంటీ సభలు పెట్టుకునేవారు. పవన్ కల్యాణ్ టీడీపీతో పొత్తు కోసం ఇంకా సరైన కారణం కోసం వెదుకుతూ ఉండేవారు. అవన్నీ రాజకీయంగానే ఉండేవి. కానీ చంద్రబాబును అరెస్ట్ చేసిన తర్వాత రాజకీయం భిన్నంగా మారింది. ఇది టీడీపీకి మేలు చేసిందనేది ఎక్కువ మంది భావన.

# కర్నూలు ప్రభుత్వాసుపత్రికి ఏమైంది

కర్నూలు, నవంబర్ 2 ఏడు జిల్లాలకు ప్రధాన వైద్య కేంద్రమైన కర్నూలు సర్వజన ఆస్పత్రిలో ఏం జరుగుతోంది? రోగులకు అత్యంత కీలకమైన ఎంఆర్ఐ, సిటీ స్కాన్ సెంటర్లను అధికారులు ఎందుకు సీజ్ చేశారు? రోగులు పడుతోన్న బాధలు.. ఈ వివరాల్లోకెళ్తే.. కర్నూలులోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఏడు జిల్లాలకు అతి కీలకమైన ప్రభుత్వ ఆసుపత్రి. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు అనంతపురం, కడప, ప్రకాశం, బళ్ళారి, మహబూబ్‌నగర్, రాయచూరు జిల్లాల నుంచి నిత్యం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి వైద్యం కోసం రోగులు వస్తుంటారు. ఎమ్మారై, సిటీ స్కాన్ అనేటివి కీలకమైనవి ఖరీదైనవి కూడా. వీటి ద్వారా రోగి స్థితిని తెలుసుకునేందుకు ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించింది. ఎమ్మారై సెంటర్ ని ప్రమోదిని సంస్థకి, సిటీ స్కాన్ సెంటర్ ని సాఒ డయాగ్నస్టిక్ సెంటర్ కి ప్రభుత్వం అప్పగించింది. ఒక రోగికి ఒక ఎమ్మారై లేదా సిటీ స్కాన్ చేస్తే కొంత మొత్తాన్ని ప్రభుత్వము ఆయా సంస్థలకు చెల్లిస్తోంది. ఒక్కొక్క ఎమ్మారై లేదా సిటీ స్కాన్ కి ఎంత అనేది అధికారులు బయటకు చెప్పడం లేదు. మిషన్లు ఏర్పాటు చేయడం వాటి నిర్వహణ కరెంటు బిల్లులు ఇతర ఖర్చులు అన్నీ ఆ సంస్థలు భరించాలి.కానీ గత నాలుగు సంవత్సరాలుగా ఆ సంస్థలు కరెంటు బిల్లులు చెల్లించలేదు. రెండు సంస్థలు కలిపి 70 లక్షల పైగా విద్యుత్ బకాయిలు ఉన్నాయి. ఆసుపత్రి అధికారులు జిల్లా కలెక్టర్ సహా ఎన్నోసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆ సంస్థలు స్పందించడం లేదు. పైగా ఎమ్మారై సిటీ స్కాన్ కేసులు వాస్తవాని కంటే ఎక్కువగా చేసినట్లు చూపించి ఎక్కువ మొత్తంలో డబ్బులు డ్రా చేస్తున్నట్లు కూడా కలెక్టర్ డాక్టర్ జి సృజన, హాస్పిటల్ సూపరిండెంట్ లు డాక్టర్ వెంకట రంగారెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ల దృష్టికి వచ్చింది. ఏదో పెద్ద గోల్మాల్ జరుగుతున్నట్లుగా కూడా అధికారుల దృష్టికి వచ్చింది. దీనిపై మొత్తం విచారణ జరగాలని, భావించి ఆ రెండింటిని సీజ్ చేశారు. దీంతో సిటీ స్కాన్ ఎమ్మారై చేయించుకోవాల్సిన




రోగుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. రోగులు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు చేసినట్లు కలెక్టర్ సృజన సూపరింటెండెంట్ లు వెంకట రంగారెడ్డి ప్రభాకర్ రెడ్డి లు తెలిపారు.రాత్రింబవళ్లు సిటీ స్కాన్, ఎమ్మారైలు చేయరు. 24 గంటలు రౌండ్ ది ఇయర్ పనిచేసిన కూడా 48 కేసులకు మించి చేయలేరు. కానీ రోజుకు 100 కేసులు చేసినట్లు రికార్డుల్లో చూపించి డబ్బులు డ్రా చేసుకుంటున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది దీనిపై కూడా ఇంటర్నల్ గా విచారణ జరుగుతున్నట్లు సమాచారం. పైగా గత కొన్నేళ్లుగా చెల్లించాల్సిన కరెంటు బకాయిలు చెల్లించకపోవడం కూడా ఈ ప్రైవేట్ సంస్థల దోపిడీకి నిదర్శనంగా భావిస్తున్నారు. సిటీ స్కాన్ ఎమ్మారై సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిపోవడంతో వివిధ ప్రజా సంఘాలు ధర్నా చేసేయి. వెంటనే ప్రత్యామ్నాయ మార్గం చూడాలని డిమాండ్ చేశాయి. ఇదే రేట్ల ప్రకారం ఇతర డయాగ్నస్టిక్ సెంటర్ ల నుంచి ఎమ్మారై సిటీ స్కాన్ సేవలు రోగులకు అందిస్తామని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచిస్తున్నామని కలెక్టర్ డాక్టర్ జి సృజన తెలిపారు.

# క్యాంపు ఆఫీసులపై క్లారిటీ వచ్చేసిందా

విశాఖపట్టణం, నవంబర్ 2, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి విధానంలో భాగంగా? ఉత్తరాంధ్ర అభివృద్ధిపై విశాఖలో ముఖ్యమంత్రి పర్యవేక్షణ, సమీక్ష సమావేశాలకోసం అవసరమైన భవనాల ఎంపిక కొలిక్కి వచ్చింది.రాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు సహా, ఇతర అధికారులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి అవసరమైన భవనాలను గుర్తించామని అధికారుల కమిటీ ముఖ్యమంత్రికి వివరించింది.విశాఖలో సీఎం క్యాంపు ఆఫీసుకోసం గుర్తించిన వివిధ భవనాల వివరాలను అధికారులు సిఎంకు తెలియ చేశారు. విశాఖలో ఇప్పటికే వివిధ ప్రభుత్వ విభాగాలు, వాటి కార్యాలయాలు 2,27,287 చదరపు అడుగులు విస్తీర్ణంలో ఉన్నాయని కమిటీ గుర్తించింది.రాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు సహా, ఇతర అధికారులు తమ కార్యకలాపాలు నిర్వహించడానికి అవసరమైన భవనాలను కూడా గుర్తించామని అధికారుల కమిటీ సీఎంకు తెలిపింది. 2,27,287 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న కార్యాలయాల్లో సీనియర్ అధికారులకు అవసరమైన క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చని తెలిపింది. వారి వసతికి కూడా ఆయా విభాగాల పరిధిలో ఉన్నవాటిని వినియోగించుకోవచ్చని వెల్లడించింది.ఐటీ హిల్‌పై ఉన్న మిలీనియం టవర్‌లో అందుబాటులో ఉన్న 1,75,516 అడుగుల విస్తీర్ణంలో మిగిలిన సీనియర్ అధికారులు క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొంది. ఇంకా కొంతమంది అధికారుల కోసం, వారి కార్యాలయాల కోసం మరికొన్ని ప్రైవేటు భవనాలను గుర్తించామని సీఎం వైఎస్ జగన్‌కు వివరించింది. ఈ మేరకు 3,98,600 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని గుర్తించామని తెలిపింది. ప్రభుత్వంలోని సీనియర్ అధికారుల కార్యకలాపాలు, వారి వసతి కోసం ప్రభుత్వ భవనాలు, ప్రైవేటు భవనాల్లో మొత్తం 8,01,403 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని గుర్తించామని చెప్పింది.ముఖ్యమంత్రి కోసం ఐదు రకాల భవనాలు..ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, వసతి కోసం ఐదు రకాల భవనాలను గుర్తించినట్టు కమిటీ వెల్లడించింది. ఆంధ్రా యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఓపెన్ వర్సిటీ బ్లాకులు, సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ భవనాలు, మిలీనియం ఎ–టవర్, మిలీనియం బి–టవర్, రుషికొండలోని టూరిజం రిసార్టులను గుర్తించామని వివరించింది.ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, వసతి, అధికారులతో సమావేశాల కోసం సరిపడా గదులు, భద్రతా సిబ్బంది ఉండేందుకు సదుపాయాలు, ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని కమిటీ తెలిపింది.ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా, పౌరులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా, ముఖ్యమంత్రికి భద్రత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని స్పష్టం చేసింది. అంతేకాకుండా ముఖ్యమంత్రి రాకపోకల సమయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా చూశామని తెలిపింది. అదే సమయంలో సౌలభ్యతను కూడా దృష్టిలో ఉంచుకున్నామని చెప్పింది.ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, వసతి కోసం ఐదు రకాల భవనాలను గుర్తించినట్టు కమిటీ వెల్లడించింది. ఆంధ్రాయూనివర్శిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, ఓపెన్ వర్శిటీ బ్లాకులు, సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ భవనాలు, మిలీనియం ఎ-టవర్, మిలీయనం బి- టవర్, రుషికొండలోని టూరిజం రిసార్టులను గుర్తించామని కమిటీ వివరించింది.ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, వసతి, అధికారులతో సమావేశాలకోసం సరపడా గదులు, భద్రతా సిబ్బంది ఉండేందుకు సదుపాయాలు, ఇలా అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్నారు.ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా, పౌరులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా, ముఖ్యమంత్రికి భద్రత తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నామన్న అధికారులు.ట్రాఫిక్ దృష్ట్యా, యూనివర్సిటీ అకడమిక్ కార్యకలాపాలకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో యూనివర్సిటీ భవనాలను పరిగణనలోకి తీసుకోలేదని కమిటీ వెల్లడించింది. అలాగే వీఎంఆర్‌డీఏ ప్రాంతంలో కూడా పెద్ద ఎత్తున రద్దీ ఉంటుందని, చుట్టూ పెద్ద ఎత్తున వ్యాపార సంస్థలు ఉన్నందున భద్రతాపరంగా ఇబ్బంది ఉందని తెలిపింది. సీఎం క్యాంపు కార్యాలయం ఇక్కడ పెడితే వారందరికీ ఇబ్బందులు వస్తాయని, అధికారులకు సరైన వసతి కూడా దీనికి సమీపంలో లేదని వెల్లడించింది.మిలీనియం టవర్‌లో ఒక దాంట్లో ఇప్పటికే కొన్ని కంపెనీలు నడుస్తున్నాయని, రెండో టవర్ కూడా ఆఫీసుకు సరిపోయినా, సీఎం వసతికి సరిపోదని, భద్రతా కారణాల వల్ల కూడా అంత అనుకూలత లేదని తేల్చింది. రుషికొండ వద్ద నిర్మించిన రిసార్టుల కోసం నిర్మించిన భవనాలు సీఎం క్యాంపు కార్యాలయం కోసం అత్యంత అనుకూలంగా ఉన్నాయని అధికారుల కమిటీ నిర్ధారించింది.వీఐపీల రాకపోకల వల్ల పౌరులకు ఎలాంటి అవాంతరాలు లేకుండా, నగరంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఈ భవనాలు ఉన్నాయని, పార్కింగ్, ఆఫీసు,వసతి,భద్రతా సిబ్బందికి, సీఎం సెక్రటరీల కార్యకలాపాలకు, ఈ భవనాలు సరిపోతాయని సూచించింది.హెలిప్యాడ్ కూడా సమీపంలోనే ఉందని, దీనివల్ల నగరంలో ట్రాఫిక్‌కు, పౌరులకు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని వెల్లడించింది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని నివేదికను ఖరారుచేస్తున్నామని అధికారుల కమిటీ తెలిపింది.ఐటీ హిల్‌పై ఉన్న మిలీనియం టవర్‌లో అందుబాటులో ఉన్న 1,75,516 అడుగుల విస్తీర్ణంలో మిగిలిన సీనియర్ అధికారులు క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవచ్చని కమిటీ అభిప్రాయపడింది. కొంతమంది అధికారులకోసం, వారి కార్యాలయాలకోసం మరికొన్ని ప్రైవేటు భవనాలను గుర్తించామని, 3,98,600 చదరపు అడుగులు విస్తీర్ణాన్ని గుర్తించామని పేర్కొన్నారు.ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు కార్యలాపాలు, వారి వసతి కోసం ప్రభుత్వం భవనాలు, ప్రైవేటు భనాల్లో 8,01,403 చదరపు అడుగులు విస్తీర్ణాన్ని గుర్తించామని కమిటీ అధికారులు సిఎంకు తెలిపారు.

## ఆళ్లగడ్డలో స్ట్రీట్ ఫైట్...

కర్నూలు, నవంబర్ 2, ఒకవైపు నంద్యాలలో శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డి , మరో వైపు ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర రెడ్డితో ఢీ అంటే ఢీ అంటున్నారు భూమా అఖిలప్రియ. తాజాగా ఆళ్లగడ్డలో భూమా వర్సెస్ గంగుల వర్గాల స్ట్రీట్ ఫైట్ హాట్ టాపిక్ అయింది. గతంలో నంద్యాలలో శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అవినీతి పై సవాల్ చేశారామె.. ఎవరు అభివృద్ధి చేశారు , ఎవరు అవినీతికి పాల్పడ్డారో బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేయడం , పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం అప్పట్లో సంచలనమైంది. ఇప్పుడు ఎమ్మెల్యే బిజేంద్ర రెడ్డి పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు అఖిలప్రియ. దొర్నిపాడులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతున్న టైంలో వెళ్లిన అఖిల?కలెక్టర్‌కు సమస్యలు చెబుతున్న టైంలోనే అక్కడికి వచ్చారు బ్రిజేంద్ర రెడ్డి.కేసి కెనాల్ రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరిన భూమా ఆ తర్వాత ఎమ్మెల్యేపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేసారు. ప్రజలు సమస్యలు చెప్పుకునే స్పందన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలా కూర్చుంటారంటూ ఘాటైన పదజాలం వాడారామె. ఎమ్మెల్యే ఎదురుగా కూర్చుంటే? ఆయన మీద ఆయన అనుచరుల ఆగడాల మీద కలెక్టర్‌కు ఎలా ఫిర్యాదు చేస్తారని ప్రశ్నించారు అఖిలప్రియ. అధికారులు మాత్రమే కూర్చోవాల్సిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలా కూర్చుంటాడన్నారు. నియోజకవర్గానికి సీఎం ప్రకటించిన 100 కోట్లు తీసుకురావడానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేకు చేతకాలేదని, రైతులకు సాగునీరు తెప్పించడం చేతకాకపోతే పక్కన కూర్చోవాలని, ఎలా తెప్పించుకోవాలో తాము చేసి చూపిస్తామని సవాల్ చేశారు అఖిల. దీనికి ఎమ్మెల్యే బ్రిజేంద్ర రెడ్డి సైతం తీవ్ర స్థాయిలో రియాక్ట్ అయ్యారు. ప్రోటోకాల్ తెలియకుండా గతంలో మంత్రి పదవి ఎలా చేశావంటూ? ఆమెను నిలదీశారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న ఐదేళ్లలో ఏనాడైనా రైతుల కష్టాలు పట్టించుకున్నావా అంటూ రివర్స్ అటాక్ చేశారు ఎమ్మెల్యే. పంచాయతీ కోసం ఇంటికి వస్తే డబ్బులు లాక్కునే కల్చర్ మీది, చిల్లర రాజకీయం మానుకొని జనానికి మంచి చేయడం గురించి ఆలోచించాలంటూ? ఘాటుగా రియాక్ట్ అయ్యారాయన.ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆళ్ళగడ్డ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఎన్నికల నాటికి ఈ యుద్ధం హద్దులు మీరి పీక్స్‌కు చేరే అవకాశం ఉందంటున్నారు పరిశీలకులు. ఇది ఇంకెంత ముందుకు వెళ్ళి ఏమేం చూడాల్సి వస్తుందోనని భయపడుతున్నారు స్థానికులు.

## కార్పొరేటర్ భర్త... జేబు దొంగ

విజయవాడ, నవంబర్ 2, రాజమండ్రి జైలు నుంచి విడుదలైన తర్వాత టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు విజయవాడ చేరడానికి 14గంటల సమయం పట్టింది. దారిపొడవున చంద్రబాబుకు సంఘీ భావం తెలిపేందుకు పెద్ద ఎత్తున జనం తరలి రావడంతో జేబు దొంగలు పండుగ చేసుకున్నారు.రాజమహేంద్ర వరం నుంచి చంద్రబాబుకు అభిమానులు బ్రహ్మరథం పట్టారు. తెల్లవార్లు వేల సంఖ్యలో జనం రోడ్లపై ఎదురు చూడటంతో సందట్లో సడేమియా అన్నట్లుగా జేబు దొంగల హల్ చల్ చేశారు.చంద్రబాబు ర్యాలీలో చోరీలు చేస్తూ వైసీపీ కార్పొరేటర్ భర్త దొరికిపోయాడు. తెల్లవారుజామున నాలుగున్న సమయంలో విజయవాడ బెంజ్ సర్కిల్ లో టీడీపీ కార్యకర్తల జేబుల్లో రూ.20 వేలు కొట్టేసి గోదావరి బాబు పారిపోయేందుకు ప్రయత్నించాడు.జేబులో డబ్బులు పోయినట్టు గుర్తించిన టీడీపీ శ్రేణులు నిందితుడు గోదావరి బాబుకు దేహశుద్ధి చేవారు. గోదావరి బాబు భార్య విజయవాడ పశ?చిమ నియోజక వర్గం పరిధిలోని కొత్తపేట47వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ గోదావరి గంగగా గుర్తించారు. గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసు స్టేషన్లో గోదావరి బాబుపై కేడీ షీట్ ఉంది. జేబు దొంగతనాలు, రద్దీ ప్రాంతాల్లో సెల్‌ఫోన్ల చోరీలో ఆరితేరిన గోదావరి బాబు భార్య గత ఎన్నికల్లో వైసీపీ తరపున కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలిచింది. భార్య ప్రజాప్రతినిధి అయిన తర్వాత కూడా గోదావరి బాబు పాత వృత్తిని వదులుకోకపోవడం చర్చగా మారింది. టీడీపీ కార్యకర్తల జేబులో డబ్బులు చోరీ చేసి వాటిని వెంటనే మరొకరికి ఇచ్చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు గుర్తించారు. అక్కడి నుంచి జారుకునేందుకు ప్రయత్నించిన గోదావరి బాబును టీడీపీ కార్యకర్తలు వెంటాడి పట్టుకుని దేహశుద్ధి చేశారు. గొడవ జరుగుతుండటంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధిగా ముఖ్య అనుచరులుగా ఉన్న వారిలో చాలామంది నేరచరితులు, కాల్ మనీ వ్యాపారులు, చిల్లర దొంగలు ఉన్నట్లు టీడీపీ ఆరోపిస్తోంది.

## ఏసీబీ దాడుల్లో దొరికిపోయిన ఎంవిఐ

విజయవాడ జగ్గయ్యపేట మండలం గరికపాడు వద్ద గల జాతీయ రహదారి సరిహద్దు ఆర్ టి ఎ చెక్ పోస్ట్ లో రాత్రి 1.00 నుండి జరిగిన ఏసీబీ దాడుల్లో రూ. 76 వేల అదనపు నగదుతో వాహన ఇన్స్పెక్టర్ శేఖర్‌పట్టుబడ్డారు. ఏసీబీ ఎడిషనల్ ఎస్పీ మహేంద్ర నిర్వహించిన దాడుల్లో ఎంవిఐ శేఖర్ వ్యక్తిగత డ్రైవర్ సహా నలుగురు ప్రైవేట్ వ్యక్తులతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన్నట్లు తెలిపారు..

## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ, కబడ్డీ, సాఫ్ట్ బాల్, బేస్బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎరిగేరి విద్యార్థులు ఎంపిక.



కౌతాళం మండలం నవంబర్ 2 (విభారె న్యూస్) కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం రమేష్ నాయుడు, డైరెక్టర్ గుమ్మల రాము తెలిపారు. అండర్-14,కబడ్డీ,పిచాందు, శిరీష మరియు అండర్-17, పి మౌనిషమ్మ, ఈరన్నమరియుఅండర్-17బేస్బాల్పోటీలలో అండర్- 17 టి అంజి, వై మల్లేశ్వరి రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించడం జరిగింది. ఈకార్యక్రమంలోఉపాధ్యాయునిఉపాధ్యాయులు మాధురి, వెంకటేశ్వర్లు, లింగన్న, శ్రీనివాసులు, మల్లన్న, చిట్టి రాజు, రహీం,రంగన్న, సుధాకర్ నాయక్, రంగారెడ్డి రమేష్, బీరప్ప, రేణుక,రాజ్యలక్ష్మి, జంయరాణి, నాగేంద్రమ్మ, సుధారాణి, తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ అభినందించడం జరిగింది

## అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతన అన్నదాన కమిటీ ఏర్పాటు..



ఎమ్మిగనూరు నవంబర్ 2 విభారె న్యూస్.స్థానిక శిల్పా ఎస్టేట్ లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీకమాసమును పురస్కరించు కొని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నూతన అన్నదాన కమిటీని ఏర్పాటు చేశారు. 14.11.2023 మంగళవారంనుండి ప్రారం భమగు కార్తీక మాసమును పురస్కరించుకొని మాల ధారణ వేసిన స్వాములందరికీ దేవాలయంలో ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమము నిర్వహించబడుతున్నది. అందుకు అనుగుణంగా నూతన అన్నదాన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. రంగారెడ్డి గురుస్వామి, చిన్ని శ్రీనివాసులు స్వామి, శీను (వడ్డీలు) గురుస్వామి, మధు గురుస్వామి, రవి గురుస్వామి లను ఎన్నుకోవడం జరిగినది. మాల ధారణ స్వాములందరికీ కార్తీక శుద్ధ పాడ్యమి నుండి జనవరి 5వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరుగుతూ ఉంది.

## 9వ తేదీన జరుగు బహిరంగ వేలం 10 వ తేదీన...

కౌతాళం నవంబర్ 2 విభారె న్యూస్.. శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం ఉరుకుంద లోతేదీ.09.11.2023న జరుగు బహిరంగ వేలం సిల్డ్ టెండర్లు అనివార్య కారణాల దృష్ట్యా తేదీ.10.11.2023న టెండర్లు నిర్వహించబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారిని వాణి తెలిపారు.

## నేడు షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు

కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 02 విభారె న్యూస్.శుక్రవారం షష్టి సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేషమైన రోజు.ఈరోజు శ్రీ స్వామి వారిని ఆరాధిస్తే విశేష ఫలితం కలుగుతుంది. వివాహం కానివారు ,ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ,సంతాన సమస్యలు ఉన్నవారు ఈరోజు స్వామి వారిని పూజిస్తే అన్ని సమస్యల నుండి విముక్తి కాగలరు.స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు..అభిషేకం -200/-సంప్రదించవలసిన నెంబర్ - శ్రీధర్ శర్మ - 7995202082..దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్: 8896123777

# సిపిఐ పోరాట ఫలితంగా పెద్ద కడుబూరు కరువు మండలంగా ప్రకటించబడింది : సిపిఐ

పెద్దకడుబూరు నవంబర్ 02 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలం పేరుకు మాత్రమే కరవు మండలాలు ప్రకటించకుండ ప్రభుత్వాము ప్రకటించిన కరువు మండలాలకి బడ్జెట్ కేటాయించి వలసలు నివరించాలి సిపిఐ డిమాండ్ కర్నూల్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలంటూ సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్నోసార్లు ఉద్యమాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు వేసిన పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంత జరిగినా కూడా ఒక్క అధికారి గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్తం చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించికరువు జిల్లాగా గుర్తించింది అందులో భాగంగా మన పెద్ద కడుబూర్ ఉన్నందున సిపిఐ పార్టీగా హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది అనేక పోరాటాల వల్ల మన సొంత ఊరు అభివృద్ధి ఏర్పడుతుందంటే ఇంతకంటే మంచి శుభవార్త ఏముంటుందని వారు అన్నారు అనంతరం కరువు మండలాలకు బడ్జెట్ కేటాయించాలని వెంటనే ప్రభుత్వం వలసలను పోకుండా ప్రభుత్వం పని కల్పించాలని వారన్నారు ప్రభుత్వం సిపిఐ పోరాటాలను గుర్తించిందని ప్రభుత్వానికి సిపిఐ పార్టీ తరపున విప్లవ వందనాలు తెలియజేస్తున్నాం తిక్కన హనుమంతు హయత్ పటేల్ గోపాల్ నరసింహులు చంద్ర ఎయల్ వైయల్ జాఫర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు



# అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు : ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారు



గోనెగండ్ల నవంబర్ 02 విభారె న్యూస్ ప్రతినిధి:- ఎమ్మిగనూరు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల కేంద్రమైనా గోనెగండ్లలో సచివాలయం 1 కోడ్ (11390582) లో నాల్గవ రోజు ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" అన్నారు. గోనెగండ్లలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు.బి ఈ సందర్భంగా "ఎర్రకోట జగనన్న" గారు మాట్లాడుతూ పెత్తందార కోసం టీడీపీ అధినేత చంద్రబాబు పనిచేస్తే, పేదల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. ఆయన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే అందుకు నిదర్శనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారని వివరించారు. రానున్న ఎన్నికల్లో మరోసారి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించాలని కోరారు.?? బిఈ కార్యక్రమంలో ఎంపీడీవో, వైఎస్సార్సీపీ నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల యూత్ అధ్యక్షుడు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు, ఏఈ మండల కన్వీనర్, కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలెంటర్స్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నా

## పొరపాట్లు ఉంటే తెలియజేయవచ్చు: సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్.



ఆదోని నవంబర్ 02 విభారె న్యూస్. ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి పొరపాట్లు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గత నెల 27వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి,అందులో ఏమైనా తప్పులు, పొరపాట్లు జరిగి ఉంటే సంబంధిత అధికారులకు తెలపాలన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం.



ఆదోని నవంబర్ 2 విభారె న్యూస్.ఆదోని డివిజన్లో బాల్య వివాహాలు జరగకుండా నిరోధించేందుకు ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాల నివారణపై డివిజన్/మండల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ/వార్డు స్థాయి నుంచి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులందరూ బాల్య వివాహాలు నిరోధించేందుకు కృషి చేయాలన్నారు.

## మాజీ మంత్రివర్యులు కీ.శే. బి.వి.మోహన్ రెడ్డి గారికి 75వ జయంతి:-గోనెగండ్ల తెలుగుదేశం పార్టీ

×గోనెగండ్ల నవంబర్ 02 విభారె న్యూస్ ప్రతినిధి:-× తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల మండల తెలుగదేశం పార్టీ కార్యాలయం నందు జయంతి వేడుకలు జరుపుకోని గోనెగండ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆదర్శాలతో టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీకి మూల స్తంభంగా



ఎనలేని సేవలు అందిస్తూ,రాయలసీమ ముద్దు బిడ్డ పేదల పాలిట మహా నాయకుడిగా,పేదల గుండెల్లో అలుపెరగని నిలిచిన నాయకుడిగా కీ॥.శే॥.మాజీ మంత్రివర్యులు శ్రీ బి.వి. మోహన్ రెడ్డి 75వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## శ్రీశైల దేవస్థాన అన్నప్రసాద వితరణకు భక్తుల విరాళం.



శ్రీశైలం నవంబర్ 2 విభారె న్యూస్.శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవాలయంలో ప్రతినిత్యం భక్తులకు జరిగే అన్న ప్రసాద వితరణ కు బాపట్ల వాస్తవ్యులు రూ. 1,00,800/-లను శ్రీ ఎం. వెకంటేశ్వర్లు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని అన్నప్రసాద వితరణ పర్యవేక్షకులు సి. మధుసూదన్‌రెడ్డికి అందజేయడం జరిగింది. దేవాలయం వారు వీరికి సామి అమ్మవార్ల దర్శనం చేయించి శాలువాతో సత్కరించి,స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాన్ని,చిత్రపటం ను అందజేశారు.

# మద్యం కుంభకోణం జరిగిందంటూ కేసులు పెట్టడం దుర్మార్గం....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- అక్టోబర్ 2 గురువారం డోన్ పట్టణంలో టిడిపి కార్యాలయం నందు నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా కల్తీ, నాసిరకమైన మద్యం అమ్మి లక్ష కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి చంద్రబాబు హయాంలో మద్యం కుంభకోణం జరిగిందంటూ కేసు పెట్టడం దుర్మార్గంమని అన్నారు. చంద్రబాబు, కొల్లురవీంద్రపై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వరుసగా చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేయడం చాలా దారుణమని మద్యంలో దోచుకున్న దెవరో పసిపిల్లాడిని అడిగినా చెబుతారని అన్నారు. చంద్రబాబు నాయుడు ఏదో చేశారంటూ కేసులు పెట్టడం జగన్ రెడ్డి పైశాచికత్వానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ కమిటీ నాయకులు రంగయ్య గౌడ్ , పట్టణ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధను, పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటికేబుల్ కిరణ్, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలం ప్రభాకర్, ఐటిడిపి మాబు, మెకానిక్ భాష, మురళీ, సత్యం, షాషా, తెలుగుయువత కమిటీ నాయకులు గుండాల జగన్ , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవారి ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష :ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 02 :-పేదవాడి ఆరోగ్యం కోసం మే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని వైఎస్ఆర్ నగర్ లో 1కోటి 25లక్షలతో అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్లో స్థానిక కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇంచార్జ్ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ , పామ్ షావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, కో ఆప్షన్ సభ్యులు సలాంముల్లా, వైఎస్ఆర్సిపి నాయకులు, సాయిరాం రెడ్డి, జయప్రకాష్ ,సచివాలయ ఉద్యోగులు స్పెషలిస్ట్ వైద్యులు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**